GSTIN-NO:36FKPSI306PIZX

epaper:tmedia.net.in

# టి-మీడియా

సామాజికం... ప్రజల పక్షం

ఖమ్మం-భద్రాద్రి సూర్యాపేట

శనివారం , జులై 19, 2025 పేజీలు 3



## రేగాను పరామర్శించిన కేటీఆర్

**-నర్సమ్మ చిత్రపటానికి నివాళులు**

**టి మీడియా, జులై 18, పినపాక ప్రతినిధి:** పినపాక మాజీ శాసనసభ్యుడు రేగా కాంతారావు మాతృమూర్తి రేగా నర్సమ్మ ఇటీవల పరమపదించగా, శుక్రవారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల

మిగతా 2లో

## ఆరోగ్య పరిరక్షణ,జీవన ప్రమాణాల మెరుగుదల

**అర్బన్ పార్క్ అభివృద్ధి పనులు**

**-మంత్రివర్యులు**

**తుమ్మల నాగేశ్వరరావు**



**టీ మీడియా,జులై18,ఖమ్మం:** నగరంలోని వెలుగుమట్ల అర్బన్ ఫారెస్ట్ పార్కులో శుక్రవారం పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్ లతో కలిసి ప్రారంభోత్సవం, శంఖుస్థాపన లు చేశారు.ఇందులో వాకింగ్ ట్రాకులు, సైక్లింగ్ ట్రాక్, పిల్లల ఆట స్థలాలు, థీమాటిక్ గార్డెన్లు, విశ్రాంతి మండపాలు, చైన్ లింక్ ఫెన్సింగ్, కార్తీక వన భోజనం డైనింగ్ హాల్, పార్క్ సందర్శకుల కోసం ప్రత్యేకంగా నిర్మించిన భోజన హాల్, కమ్యూనిటీ కిచెన్ సమూహ సమావేశాలు, సామాజిక కార్యక్రమాల కోసం నూతనంగా నిర్మించిన వంటగది, అటవీ మంటలు, ఇతర అవసరాల కోసం వినియోగించేందుకు ట్రాక్టర్ విత్ వాటర్ టాంకర్, బ్యాటరీ ద్వారా నడిచే చెత్త తొలగింపు వాహనం, పార్క్ పరిసరాల్లో పరిశుభ్రత కోసం మున్సిపాలిటీ అందించిన ప్రత్యేక వాహనంలు ఉన్నాయి.ఈ అభివృద్ధి పనులు హరిత నిధి, మున్సిపల్ నిధులతో చేపట్టబడుతున్నాయి.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్య పరిరక్షణకు, జీవన ప్రమాణాల మెరుగుదలకు

మిగతా 3లో



## మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

**-భద్రాచలంకి అదనంగా 1500 ఇండ్లు**

**-మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.**

**టీ మీడియా,జులై18,భద్రాచలం:** మహిళలను ఆర్థికంగా అభివృద్ధి పరచడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని గిరిజన భవన్లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలను ఘనంగా నిర్వహించారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పినపాక నియోజకవర్గం శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో రాహుల్ తో కలిసి పాల్గొన్నారు. సభ ప్రాంగణాని కి విచ్చేసిన మంత్రికి మహిళలు ఘనంగా స్వాగతం పలిచారు. అనంతరం మంత్రి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ముందుగా స్థానిక





సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని మహిళా స్వయం శక్తి సంఘాల ద్వారా చేపడుతున్న పనులు, మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కల్పిస్తున్న ప్రగతి నివేదికలను వివరించారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ

మహిళా సభ్యుల బీమా పథకాన్ని పునరుద్ధరించి, సహజ మరణానికి 2 లక్షలు, ప్రమాద మరణానికి 10 లక్షల బీమా కల్పించినట్లు వివరించారు.పేదలకు ఇళ్ల నిర్మాణం ప్రధాన లక్ష్యంగా తీసుకున్న ప్రభుత్వం, తొలి దశలో అశ్వరావుపేట నియోజకవర్గానికి 4,500 ఇళ్లను మంజూరు చేసింది. అలాగే, భద్రాచలం నియోజకవర్గానికి అదనంగా 1500 ఇందిరమ్మ ఇండ్ల మంజూరుకు ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. రాబోయే మూడున్నర సంవత్సరాల్లో రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల ఇళ్ల నిర్మాణం లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు.మహిళల అభివృద్ధికి దోహదపడేలా వెయ్యి సోలార్ యూనిట్లు, పెట్రోల్ బంకుల నిర్వహణ, మహిళా సంఘాల పేరుపై బస్సుల కొనుగోలు వంటి ఆవిష్కరణాత్మక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. .భద్రాచలం శాసనసభ్యులు వెంకట్రావు మాట్లాడుతూ.మహిళా సంఘాల ద్వారా భద్రాచల%శీ% ఖ్యాతి

మిగతా 3లో

## దాడులు చేసి అక్రమ కేసులు

**అటవీ అధికారుల పై ఎఫ్‌డీవో కు పిర్యాదు**

**టీ మీడియా,జులై18, సింగరేణి (కారేపల్లి):** కారేపల్లి మండలం మాణిక్యారం ఎర్రబోడు ఊటవాగు ప్లాంటేషన్ పోడు వివాదంలో ఫారెస్టు అధికారులు పేదలపై దాడులు చేయటమే కాక అక్రమంగా కేసులు బనాయించారని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆక్షేపించింది. దీనికి సంబంధించి శుక్రవారం ఫారెస్టు డివిజనల్ అధికారి వెంకట్‌నాయక్‌కు వ్యకాస నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఐదేండ్లుగా ప్లాంటేషన్ పోడు వివాదం నడుస్తుందని, ప్లాంటేషన్‌పోడుకు ప్రత్యామ్నాయంగా

మిగతా 3లో



## వైరా బీఆర్ఎస్ పగ్గాలు

**-మదన్‌లాల్ సతీమణికి ఇవ్వాలి**

**-కేటీఆర్ తో మైనార్టీ సెల్ నేత గౌసుద్దీన్**

2లో

## సమస్యల పరిష్కారం కోసం పోరాటం

**- పాటి. అప్పారావు**

**టీ మీడియా,జులై18,సత్తుపల్లి**
:టీ జి ఎస్ ఆర్ టి సి ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి డిపో జనరల్ బాడీ సమావేశం సుధాకర్ అధ్యక్షతన జవహర్ నగర్,వడ్డెర సంక్షేమ సంఘం భవనం, సత్తుపల్లి పట్టణం నందు జరిగినది. ఈ సమావేశాన్ని ఉద్దేశించి టీజీఎస్ఆర్టిసి ఎంప్లాయిస్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పాటి. అప్పారావు మాట్లాడుతూ. సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నిరంతరం పనిచేస్తుందని రాబోవు కాలంలో ఆర్టీసీ ఎంప్లాయిస్ జేఏసీ ఏర్పాటు కోసం మరో ప్రయత్నం చేస్తామని ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలని, ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ఆర్టీసీకి కొన్ని ఇవ్వాలని, ఆర్టీసీ ఉద్యోగులందరికీ సంపూర్ణ ఉద్యోగ భద్రత ప్రకటించాలని, బకాయిలను చెల్లించాలని,2025 పేస్కెలను వెంటనే ప్రకటించాలని ఆర్టీసీలో యూనియన్ కార్యకలాపాలను పునరుద్ధరించి, గుర్తింపు సంఘ ఎన్నికలు నిర్వహించాలని,పెంచిన పనిభారాలు తగ్గించాలని, కొత్త బస్సులు కొనుగోలు చేయాలని, ఫేర్ పెయిడ్ అమౌంట్ తీసుకురావాలని, డ్రైవర్లను కేంపియల్ తీసుకురావాలని ఒత్తిడి చేయటానికి మానుకోవాలని కోరినారు. ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిల్లి రమేష్ మాట్లాడుతూ రీజియన్ వ్యాప్తంగా మూడు రోజుల డ్యూటీలను రెండు రోజులు డ్యూటీలుగా చేయటం, రెండు రోజుల డ్యూటీలను సింగల్ రోజు డ్యూటీ గా చేయడం, సరియైన ఓటి టైం చెల్లించకపోవడం, సరైన టైంలో చాట్



కౌన్సిలింగ్ లు నిర్వహించకపోవడం వలన కార్మికులపై తీవ్రమైన పని భారం పడుతుందని, యాజమాన్యం ఇలాంటి చర్యలు వెంటనే మానుకోవాలని కోరినారు.ఎంప్లాయిస్

మిగతా 3లో



## దోమల నివారణకు ఫాగింగ్

**టీ మీడియా,జులై18,రామవరం:** వర్షాకాలం ప్రారంభం అయింది. ఎక్కడ చూసినా నీళ్లు నిలుస్తుండడంతో దోమలు విజృంభిస్తున్నాయి. దోమలతో మలేరియా, డెంగీ, చికెన్ గున్యాతో పాటు వైరల్ జ్వరాలు విజృంభించే అవకాశం ఉంది. దానిని దృష్టిలో పెట్టుకుని రుద్రంపూర్ పంచాయతీ అధికారి, సిబ్బంది దోమలపై యుద్ధాన్ని ప్రకటించారు. పంచాయతి సెక్రటరీ నరేందర్ ప్రత్యేక చొరవ చూపి పంచాయతీ పరిధిలోని ప్రతి ఏరియాలో ఫాగింగ్ చేసేలా ఆదేశించారు. దీంతో ఇకనుండి వారంలో ఒకసారి ఫాగింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఇప్పటికే మురుగు కాల్వల్లో నీరు నిల్వ లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. పిచ్చి చెట్లు దోమలకు ఆవాసాలుగా మారుతున్న తరుణంలో పిచ్చి మొక్కల తొలగింపును చేపట్టారు. ఫాగింగ్ కార్యక్రమాన్ని పంచాయతీ గుమస్తా సలీం, రాజేశ్ పర్యవేక్షిస్తున్నారు.



## మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలి

**- తహశీల్దార్ సునీతా ఎలిజబెత్‌బి**

**టి మీడియా, జులై 18, ముదిగొండ :**
ముదిగొండ మండల కేంద్రంలోని రాఘవాపురం ఎంపీపీఎస్ పాఠశాలను,వికలాంగుల భవిత కేంద్రం మరియు అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పర్యవేక్షించారు ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన సన్న బియ్యం వస్తున్నాయా లేదా అని పాఠశాలల్లో విద్యార్థులకు మధ్యాహ్నం పెడుతున్న భోజన మెనూ అమలు తీరును పరిశీలించారు. విద్యార్ధులకు మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని పాఠశాల నిర్వాహకులకు సూచించారు. విద్యార్థులకు మధ్యాహ్నం పూట పెడుతున్న భోజనం సక్రమంగా నిర్వాహకులు వండి పెట్టాలన్నారు. దీనిపై ఎప్పటికప్పుడు స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు పర్యవేక్షణ చేస్తూ ఉండాలని సూచించారు. విధి నిర్వహణలో సమయపాలన పాటిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించాలని ఆమె సూచించారు. అనంతరం విద్యార్థులతో కాసేపు ముచ్చటించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామస్తులు బుర్ర సాయి గౌడ్,ఆయా పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్లకు పట్టాల పంపిణి

**మాటకు కట్టుబడిన ప్రభుత్వం : - కాంగ్రెస్ నేత రాంమ్మూర్తినాయక్**

**టీ మీడియా,జులై18, సింగరేణి (కారేపల్లి):**
కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామపంచాయతీలో శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను పంపిణి చేశారు. ఇండ్ల పట్టాలను ఇంచార్జీ ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తి నాయక్ లు లబ్ధిదారులకు అందజేశారు. పంచాయతీలో 25 మంది పేదలకు పట్టాలను పంపిణి చేయటం జరిగింది. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బానోత్ రాంమ్మూర్తినాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల గురించి ఆలోచించి ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని తీసుకవచ్చిందన్నారు. మాటకు కట్టుబడి విడుతల వారిగా పేదలకు ఇండ్ల మంజూరు చేస్తూ ప్రభుత్వం ముందడుకు వేస్తుందన్నారు. పదేండ్లు గా ఇండ్ల కోసం ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇండ్లు ఇచ్చి వారి కలలు సాకారం చేసిందన్నారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, మాజీ ఎంపీటీసీ బానోత్ రమేష్, కాంగ్రెస్ నాయకులు బానోత్ సంతోష్, గుగులోత్ రవీందర్, భూక్యా శ్రీకాంత్, భూక్య కబీర్, రామ, బాష్కు, భూక్యా కుమార్, బానోత్ రవి తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చేయలేని టిడిపి



**-వ్యక్తిగత విమర్శలు మానుకోవాలి....**

**టీ.మీడియా,జూలై 18,చింతూరు:**చింతూరు మండలంలో చింతూరు మండల టిడిపి నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి వైఎస్ఆర్ పార్టీ మాజీ ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి పై ఎమ్మెల్సీ అనంత బాబు పై విమర్శలు చేయటం శోచనీయమని మండల వైఎస్సార్ కాంగ్రెస్పార్టీఅభిప్రాయపడింది... చేతకాని అమలు చేయలేని ఎన్నో వాగ్దానాలను ఇచ్చి ప్రజలను మోసగించి అధికారంలోకి వచ్చినటువంటి తెలుగుదేశం పార్టీ...ఇచ్చిన హామీలను అమలు చేయలేక అభివృద్ధి చేయలేక దిక్కుతోచని స్థితిలో ఉన్నటువంటి ఆ పార్టీ నాయకులు ఎంతసేపు వైయస్సార్ పార్టీ నాయకులను తిట్టటం జగన్ ను తిడుతూ ప్రజల యొక్క మైండ్ ని దారి మళ్ళిస్తూ ప్రజలతో మైండ్ గేమ్ ఆడుతున్నారు... ఈ సంవత్సర కాలంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాలి.... అది చెప్పకుండా వాళ్ల పార్టీ అధ్యక్ష పదవుల కోసం మండలంలో పార్టీ రెండు గ్రూపులుగా విడిపోయి ఎవరు ఎక్కువ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని తిడితే వాళ్లకి మండల అధ్యక్ష పదవి దక్కుతుంది అనే ఆలోచనతో మా పార్టీపై విమర్శలు చేస్తున్నారు .. ఒక గ్రూప్ ప్రెస్ మీట్ పెట్టి ఖబడ్దార్ అంటారు.. ఇంకొక గ్రూపు ప్రెస్ మీట్ పెట్టి నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు.... మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కరికైనా కొత్త పెన్షన్ ఇచ్చారా... గ... 2014 సంవత్సరం నుంచి కూడా చాలామంది కాళ్ళ వాపు వ్యాధులతో విఆర్ పురం మండలంలో మన మండలంలో చనిపోయారు... అప్పుడు ఏనాడైనా ప్రభుత్వంతో నష్టపరిహారం ఇప్పించగలిగారా... మేము ఇప్పిస్తే పక్షపాతం అంటారా... అలా అయితే ఉలుమూరులో కూడా మేము టిడిపి కార్యకర్తకి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించడం జరిగింది... ఇక సీఎం రిలీఫ్ ఫండ్ గురించి ఏదో గొప్పగా మేమే ఇప్పించామని చెప్తున్నారు... ఒకసారి ఆన్లైన్లోకి వెళ్లి ఎవరు ఎంతమందికి సీఎం రిలీఫ్ ఫండ్ ఇప్పించారో చూస్తే తెలుస్తుంది... 813 కోట్లు ఇచ్చామని చెప్తా ఉన్నారు పోలవరం డబ్బులు.లుగు మండలాల్లో,మన మండలంలో ఎవరికైనా ఇచ్చారా.... ఇదిగో ఎకౌంట్లో పడతాయి అదిగో అకౌంట్ లో పడతాయి అని చెప్పి ప్రజల దగ్గర నుంచి అప్లికేషన్లు తీసుకుంటూ ప్రజల యొక్క సగం డబ్బులు జిరాక్స్ లకే ఖర్చు పెట్టిస్తున్నారు.... ఇక ఎన్నికలకు ముందు మీ నాయకులే శిరీష దేవి గారి భర్త అవినీతిపరుడని ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు తీసుకున్నాడని మీ నాయకులు చేసిన వీడియోలు మీరు చూడలేదా.... అంటే మీ నాయకులు చెప్పింది నిజం కాదా.... ఎమ్మెల్యేగా గెలిచేసరికి మాటలు మారుతాయా... అప్పుడు ఎమ్మెల్యే మీద ఆరోపణలు చేసిన నాయకులే ఇప్పుడు టిడిపి నాయకులుగా చలామణి అవటం లేదా.... ఇవన్నీ వాస్తవాలు కాదా... విలీన మండలాల్లో 32 గ్రామాలని 41.5 కాంటూర్లో చేర్చింది మా ప్రభుత్వం, మా ఎమ్మెల్సీ అనంత బాబు మా ఎమ్మెల్యే ధనలక్ష్మి కాదా ... చింతూరు పట్టణంలోని ప్రజలు పోలవరం డబ్బులు వస్తే తీసుకుంటున్నారు .అంటే దానికి కారణం మా ఎమ్మెల్సీ అనంత బాబు . ఈ కార్యక్రమంలో చింతూరు జడ్పిటిసి చిచ్చడి మురళి... ఎంపీపీ సవలం అమల.. సర్పంచ్ ముచ్చిక నాగార్జున, మండల కో ఆప్షన్ మెంబర్ మహమ్మద్ జిక్రియ, వైయస్సార్ పార్టీ మండల కన్వీనర్ వై రామలింగారెడ్డి, నాయకులు కోట్ల కృష్ణ, ఎస్కే. ఖాదర్ షరీఫ్ , షహేన్నా( పండు ),కాకా సీతారామయ్య , కుర్సం నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# వైరా బీఆర్ఎస్ పగ్గాలు

**-మదన్‌లాల్ సతీమణికి ఇవ్వాలి**

**-కేటీఆర్ తో మైనార్టీ సెల్ నేత గౌసుద్దీన్**

**టీ మీడియా,జులై18, సింగరేణి (కారేపల్లి):**
వైరా నియోజవర్గ బీఆర్ఎస్ పగ్గాలను దివంగత వైరా మాజీ ఎమ్మెల్యే బానోత్ మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల కు ఇవ్వాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు ఆ పార్టీ శ్రేణులు వినతిపత్రాన్ని అందజేశారు. శుక్రవారం మదన్‌లాల్ ఇంటికి వచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించిన కేటీఆర్‌ను బీఆర్ఎస్ మైనార్టీ సెల్ జిల్లా నాయకులు ఎస్‌కె.గౌసుద్దీన్ కోరారు. కేటీఆర్‌కు వైరా లో పార్టీ పరిస్థితిని వివరించినట్లు గౌసుద్దీన్ తెలిపారు. బీఆర్ఎస్ బలంగా ఉన్నప్పటికీ కొంతమంది మదన్ లాల్ కు వ్యతిరేకంగా పనిచేసి ఓడించారని తెలిపారు. దివంగత నేత బానోత్ మదన్‌లాల్ పార్టీ కోసం, కార్యకర్తల కోసం అహర్నిశలు కష్టపడ్డారని, కార్యకర్తలను కాపాడుకోవటానికి వారి వెంటే ఉన్నారని వివరించినట్లు తెలిపారు. వైరా నియోజకవర్గంలో బీఆర్ఎస్ శక్తివంతంగా ఉండాలంటే మదన్‌లాల్ సతీమణి బానోత్ మంజుల కు నియోజకవర్గ బాధ్యతలను అప్పజెప్పాలని ఆయన కోరినట్లు గౌసుద్దీన్ తెలిపారు.

**రేగాను పరామర్శించిన**

తారక రామారావు కరకగూడెం మండలంలోని సమత్ భట్టుపల్లిలో రేగా నర్సమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, రేగా కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రులు పువ్వాడ అజయ్ కుమార్, సత్యవతి రాథోడ్, వనమా వెంకటేశ్వరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర ,రాకేష్ రెడ్డి ,మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు ,హరి ప్రియ ,శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరా లో అంతరాయం

**టి మీడియా, జులై 18, ముదిగొండ :**
ముదిగొండ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని విద్యుత్ వినియోగదారులకు పారిశ్రామిక వినియోగదారులకు రేపు ఉదయం ఎనిమిది గంటల నుంచి పది గంటల వరకు విద్యుత్ ఉప కేంద్రం ,లైన్స్ ల లో మరమత్తులు చెట్ల తొలగింపు కార్యక్రమం ఉన్నందున విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగుతుంది. . కావున వినియోగదారులు సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాం. ఎం శ్రీనివాసరావు ఏఈ



# కళాశాల సమస్యలు పరిష్కరించాలి

**-వరక అజిత్**

**టి మీడియా, జులై 18, పినపాక ప్రతినిధి:**
ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం అశ్వాపురం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సెమినార్ లోఆయన మాట్లాడుతూ,జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మధ్యాహ్న భోజనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు పేద గిరిజన విద్యార్థులని, ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలలపై దృష్టి సారించాలని, కళాశాలలో సరైన ప్రయోగశాలలు లేక పోవడం వలన విద్యార్థులు ప్రయోగాలకు దూరమై వాళ్ల మేధస్సును కోల్పోతున్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన విద్యార్థులు విద్యకు దూరమవుతున్నారని, క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు లేక విద్యార్థులఅవస్థలుపడుతున్నారన్నారు. ఈకార్యక్రమంలఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఈనపల్లి పవన్ సాయి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అక్కినపల్లి నాగేంద్రబాబు, ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు,ఈనపల్లి సిద్ధార్థ, పరిదల నిఖిల్, మమతా సమతా గీతా కళ్యాణి అఖిల్ శ్యామ్ వంశీ తదితరులు పాల్గొన్నారు.



## శాశ్వత యోగ సేవా కేంద్రానికి సహకరిస్తాం

**బార్ అసోసియేషన్ అధ్యక్షులు**

**తొండపు వెంకటేశ్వరరావు**

**టి మీడియా, జులై 18, ఖమ్మం**

ఖమ్మం బార్ మెంబర్లకు శాశ్వత యోగ సేవా కేంద్రానికి సహకరిసానని డిస్ట్రిక్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వరావు చెప్పారు. శుక్రవారం తెలంగాణ యోగ సంఘం ఆధ్వర్యంలో యోగ సేవక్ సభ్యత్వ శిక్షణా కార్యక్రమం ఖమ్మంలో ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో యోగా సామాజిక ప్రయోజనాలు వృద్ధి, వ్యక్తిగత దారుఢ్యం, అభివృద్ధి వివిధ ప్రాణాయామ ఆసనాలు గురించి తెలియజేస్తూ సాధన చేపించారు. యోగ తెలంగాణకై కేజీ నుంచి పీజీ వరకు యోగ విద్యను పాఠ్యాంశంగా చేర్చాలని, 90 రోజుల్లోపు గ్రామ మండల జిల్లా కేంద్రాల్లో 50 వేల మందిని 50 వేల రూపాయల వేతనంతో అధికారికంగా నియమించాలన్నారు. యోగ శాస్త్ర కారులను నామినేటెడ్ పద్ధతి ద్వారా చట్ట సభల్లోకి తీసుకోవాలని, యోగా సంపూర్ణ బాధ్యతను గవర్నమెంట్ నిర్వహించాలని, యోగ మంత్రిత్వ కార్పొరేషన్ శాఖలు ఏర్పాటు చేయాలని తెలంగాణ యోగ సంఘం అధ్యక్షులు మరికంటి వెంకట్ అడ్వకేట్ అభ్యర్థించారు. సంఘం నుంచి ప్రతి శుక్రవారం ఉచిత యోగ శిక్షణ సేవా కార్యక్రమానికి సంఘం నుంచి ఒక టీచర్ని నియమిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ఖమ్మం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు అన్ని విధాల సహకరించి సంఘం తీసుకున్న చారిత్రాత్మ నిర్ణయాలకు మేము సహకరిస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పీపీ శంకర్, శాస్త్రీయమైన విధానం యోగా అని ఎంతో ఉపయోగపడుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా టీచర్స్ వరలక్ష్మి, మానస, రమేష్, అడ్వకేట్స్ విజయ శాంత, కోటేశ్వరరావు, చరణ్, పాల్గొన్నారు.

## తలసేమియా వ్యాధికి టెస్టుల నిర్వహణ

**జాగ్రత్తలు తీసుకోవాలి : మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళికృష్ణ**

**టి మీడియా, జులై 18, ఇల్లందు**

ట్రైబల్ విద్యార్థిని విద్యార్థులకు మెడికల్ క్యాంపులో భాగంగా తలసేమియా (సికిల్ సెల్) వ్యాధికి సంబంధించి టెస్టులను నిర్వహించారు. ఈ సందర్భంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మురళీకృష్ణ మాట్లాడుతూ 50 మంది విద్యార్థులకు ఈ తలసేమియా వ్యాధి సంబంధించినటువంటి టెస్టలను పేద విద్యార్థులకు చేయడం సంతోషం అనిపించింది, ఈ వ్యాది ఒక జన్యువులకు సంబంధించిన అనువంశిక రక్త సంబంధిత వ్యాధి, సాధారణంగా ఎర్ర రక్త కణాలు గుండ్రంగా ఉండాలి కానీ కొడవలి ఆకారంలో ఉంటాయి, కావున దీనివల్ల శరీరంలో హిమోగ్లోబిన్ స్థాయి తగ్గుతుంది, అందువలన తరచు వైద్య పరీక్షలు చేపించుకోవాలన్నారు. నీరు ఎక్కువ తీసుకోవాలి, ప్రతి నెల బ్లడ్ ఎక్కించుకోవాలని, ఈ విధంగా జాగ్రత్త తీసుకోవాలని సూచించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలోని, ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్ రామలింగేశ్వర అధ్యక్షతన కార్యక్రమంలో బి .పరాగ్ని హెచ్ఈ, ఎన్ఎస్-ఎస్ యూనిట్- 1 ప్రోగ్రాం ఆఫీసర్ తోర్తి జాన్, యూనిట్- 2 కాలం ప్రసాద్ బాబు ఏ ఎన్ఎంఎస్ మీనా జే. సింధు, విమల అనుష అరుణ శ్రీదేవి హిలత, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# యూరియా, డీఏపీ అందేలా చూడండి

**ఎమ్మెల్యేకు రైతుల వినతి**

**టి మీడియా, జులై 18, దుమ్ముగూడెం**

దుమ్ముగూడెం మండలంలో యూరియా, డీఏపీ కొరత తీవ్రంగా ఉందని, ఆ కొరత తీరే పరిష్కార మార్గాన్ని చూపించాలని సీతారాంపురం ప్రాంత రైతులు ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు విన్నవించుకున్నారు. దుమ్ముగూడెం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేను కలిసిన ఆ ప్రాంత రైతులు సమస్యను వివరించారు. మండలంలో రైతులు యూరియా, డీఏపీ అందక చాలా ఇబ్బంది పడుతున్నారని, సొసైటీల ద్వారా అందిస్తున్న ఎరువులు సరిపోవటం లేదని ఉన్నత అధికారులతో మాట్లాడి ప్రైవేట్ డీలర్లకు కూడా ఎరువులను కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ అన్నె సత్యనారాయణమూర్తి, నాయకులు కుంజ శ్రీను, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గౌవరం దక్కింది

**-ముగ్గులు పోస్తూ కన్నీరు**

**టి మీడియా, జులై 18, ముదిగొండ** :సొంత గూడు అనేది ప్రతి ఒక్కరి కల ఎన్నో సంవత్సరాలుగా సొంత గూడు లేక ఎన్నో బాధలను, అవమానాలను ఎదుర్కొని నేడు కాంగ్రెస్ పాలనలో తమకు ఇందిరమ్మ ఇల్లతో వారికి ఒక గౌరవం దక్కిందని కన్నీరు పెట్టుకున్న ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు. మండల కేంద్రమైన ముదిగొండలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గుల పోసే కార్యక్రమాలన్ని అధికారులు, మండల నాయకులు అధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల మాజీ జడ్పిటిసి మందరపు నాగేశ్వరరావు (బుల్లెట్ బాబు), ఐఎన్టియుసి మండల అధ్యక్షులు ఉసికల రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంలో సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రతిష్టాత్మకంగా నిరుపేదలకు ఇల్లు నిర్మాణం చేపట్టి నేడు వారి గుండెలో చివరి శ్వాస వరకు నిలిచిపోతారని, రాష్ట్ర ప్రభుత్వములో ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలనేదే ప్రభుత్వం ఒక ధ్యేయమని అందులో భాగంగానే డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అభివృద్ధి పదంలోనే నేడు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు తీసుకెళుతున్నారన్నారు. నేడు ముగ్గులు పోస్తుంటే ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుల కుటుంబాల కళ్ళలో ఆనందం చూస్తుంటే ఎంతో సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో మండల తాహసిల్దార్ సునీత ఎలిజిబెత్ , ఇందిరమ్మ ఇల్లు సూపర్డెంట్ గంట భాస్కరరావు, ఎంపీడీవో శ్రీధర్ స్వామి, గ్రామ కార్యదర్శి రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మందరపు ఉపేందర్ రావు, మాజీ సర్పంచ్ గుర్రం వెంకయ్య, బిసి సెల్ అధ్యక్షులు బూరుగు శ్రీను, కొమ్ము నర్సింహా రావు, మల్లెల ఉపేందర్, ఇరుకు వెంకటేశ్వర్లు, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు కట్టకూరి శ్రీను, నాయిని వెంకన్న, బలంతు వెంకన్న, ఇరుకు ప్రభాకర్, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ, వేల్పుల హరికృష్ణ, నాగరాజు, టీడీపీ గ్రామ శాఖ అధ్యక్షులు బొడ్డు రామారావు, టీడీపీ జిల్లా నాయకులు మదాల శ్రీనివాస్, సిపిఎం నాయకులు ఇరుకు నాగేశ్వరావు, ఇరుకు ఉప్పలి, ఎమ్మార్పీఎస్ నాయకులు కట్టకూరి సురేష్ తదితరులు ఉన్నారు.



**ఆరోగ్య పరిరక్షణ,జీవన ప్రమాణాల మెరుగుదల**

ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందన్నారు. ఖమ్మం నగరం నగర హరితవనం అభివృద్ధి, పరిశుభ్రతలో ఆదర్శ నగరంగాఎదుగుతోందన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ, నగరాల్లో హరిత వృద్ధి వాతావరణ నాణ్యతను మెరుగుపరచడమే కాకుండా, ప్రజారోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుందన్నారు. ప్రతి మొక్క కూడా భవిష్యత్ తరాలకు ఆశగా నిలుస్తుందన్నారు. 'ఒక మొక్క అమ్మ పేరు మీద' కార్యక్రమం ద్వారా ప్రతి ఒక్కరు తమ తల్లి జ్ఞాపకార్థంగా ఒక మొక్కను నాటాలని, దాన్ని సంరక్షించాలని అన్నారు. వన మహోత్సవం క్రింద నాటిన మొక్కలను రక్షించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజల చురుకైన భాగస్వామ్యం ఈ మహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేస్తోందని కలెక్టర్ తెలిపారు.ఈ సందర్భంగా వన మహోత్సవంలో భాగంగా "ఒక మొక్క అమ్మ పేరు మీద" అనే అంశంపై భారీ స్థాయిలో వృక్షార్చన కార్యక్రమం నిర్వహించబడింది. మంత్రి, జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా అధికారులు, ఎఫ్డిఓ మంజుల, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారా, మునిసిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు, అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, సిబ్బంది పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుతో మంచి ఆదాయ

**టి మీడియా, జులై 18, ఎర్రుపాలెం**

రైతులకు ప్రస్తుత పరిస్థితులలో ఆయిల్ పామ్ సాగు మంచి ఆదాయాన్ని అందిస్తుందని ఒకసారి మొక్క నాటితే 30 సంవత్సరాల వరకు ఆదాయాన్ని ఇచ్చే పంట అని, కోతుల నుండి ప్రకృతి వైపరీత్యాల నుండి ఎటువంటి హాని ఉండదని, చీడ పీడలు తక్కువగా ఆశిస్తాయని, మార్కెటింగ్ సౌకర్యం ఉంటుందని ఏఈఓ వంశీకృష్ణ రైతులకు సూచించారు. నారాయణపురం, రాజుపాలెం గ్రామాల రైతులకు ఆయిల్ ఫామ్ పంట సాగుపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ ప్రభుత్వం రూ.200 విలువ కలిగిన ఆయిల్ ఫామ్ మొక్కని రాయితీపై 20 రూపాయలకే అందిస్తుందని 4 సంవత్సరాల కాలం పాటు నిర్వహణ ఖర్చుల కింద ప్రతీ సంవత్సరం ఎకరాకు 4,200 రూపాయల చొప్పున ఇస్తుందని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుకు ఎస్సీ, ఎస్టీలకు 100 శాతం బీసీలకు చిన్న సన్న కారు రైతులకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీపై డ్రిప్ పరికరాలు ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఆయిల్ పామ్ మొక్కలకు తోట నిర్వహణ ఖర్చులకు నాలుగు సంవత్సరాల వరకు డ్రిప్ ఇరిగేషన్‌కు ఒక ఎకరానికి 50,918 రూపాయలు ప్రభుత్వం సబ్సిడీ ఇస్తుందని తెలిపారు.

**నానో యూరియా..**

నానో యూరియా వాడకం వల్ల మొక్కకు పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని నానో యూరియా వాడకం వల్ల ఖర్చు తక్కువ, పర్యావరణ కాలుష్యం పరిమితంగా ఉంటుందని రైతులకు వివరించారు. 2- 4 ఎంఎల్ లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. ఒక బస్తా యూరియాలో ఎంత అయితే నత్రజని పోషకం ఉంటుందో అంతే నత్రజని పోషకం 1/2 లీటరు నానో యూరియా ద్వారా లభిస్తుందని అన్నారు. యూరియాని ఒకే సారి కాకుండా పంటలో దఫదఫాలుగా వేసుకోవాలని సూచించారు. నానో యూరియాని అన్ని రకాల పురుగు మందులతో కలిపి పిచికారి చేసుకోవచ్చని తద్వారా పంట పెట్టుబడి తగ్గుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాజుపాలెం సొసైటీ సిఈవో శివారెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## దాడులు చేసి అక్రమ కేసులు

సగం పోడు భూమి ఇస్తామని ఒప్పందంతో పోడుదారులు ప్లాంటేషన్‌కు ఒప్పుకున్నారని ఎఫ్డీవోకు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నం వెంకటేశ్వర్లు, అధ్యక్షులు మెరుగు సత్యనారాయణ లు వివరించారు. ఒప్పందాన్ని అమలు చేయకుండా ప్లాంటేషన్‌పై హక్కు కల్పించకుండా పేదలను స్థానిక ఫారెస్టు అధికారులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు తెలిపారు. గురువారం చర్చలకు పిలిచి పోడుదారులను రెచ్చగొట్టి వివాదాన్ని తెరలేపారన్నారు. చర్చలకు వెళ్ళిన ఘర్షణను ఆపిన నాయకులపైన కేసులు పెట్టటం ఎంతవరకు సబబు అని అన్నారు. ప్లాంటేషన్ పోడు వివాదం జఠిలం కాకుండా చూడాలని పోడుదారుల న్యాయమైన డిమాండ్‌ను అమలు చేసి అక్రమంగా పోడుదారులు, నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని వినతిలో కోరారు. వినతిపత్రం అందజేసిన వారిలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు, సహాయకార్యదర్శి యర్రా శ్రీనివాసరావు, నాయకులు కే.నరేంద్ర, భూక్యా శ్రీనివాస్, ఎఫ్ఆర్సీ కమిటీ, ఆదివాసి గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు వజ్జా రామారావు తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

ప్రపంచవ్యాప్తంగా వ్యాప్తి చెందిందన్నారు. భద్రాచలం నియోజకవర్గ పరిధిలోని 390 మహిళ సమాఖ్య సంఘాల ద్వారా సుమారు 40000 మంది మహిళలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు. .జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.లి భద్రాచలం నియోజకవర్గం లోని మహిళలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కలెక్టర్ అన్నారు. ఈ ప్రాంత మహిళలు తయారు చేసే ఆహార పదార్థాలు దేశంలోని ఇతర ప్రాంతాల మహిళలకు ఆదర్శప్రాయం అన్నారు.ఐటీడీఏ పీవో రాహుల్ మాట్లాడుతూప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగపరచుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. .పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ..లి మహిళల అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు గురించి వివరించారు.అనంతరం భద్రాచలం నియోజకవర్గం పరిధిలోని 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు, బ్యాంకు లింకేజీ ద్వారా 268 స్వయం సహాయక సంఘాలకు 17.64 కోట్లు మరియు లోన్ బీమా ద్వారా 17 మంది సభ్యులకు 22 లక్షల 49 వేల 230 రూపాయలు, లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, డి ఎస్ఓ రుక్మిణి, భద్రాచలం తాసిల్దార్ వెంకటేశ్వర్లు, వివిధ శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, మహిళా సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం పోరాటం

యూనియన్ సత్తుపల్లి డిపో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఎంప్లాయిస్ యూనియన్ సత్తుపల్లి డిపో గౌరవాధ్యక్షులుగా సుధాకర్ వర్కింగ్ ప్రెసిడెంట్ గా డి.వి.రావు వైస్ ప్రెసిడెంట్గా ఎన్.ఆర్.కృష్ణ ప్రెసిడెంట్ గా డి.కృష్ణ డిపో కార్యదర్శిగా బి.రాంబాబు, జాయింట్ కార్యదర్శిగా రాజేష్,రాంబాబు, అసిస్టెంట్ సెక్రటరీగా నాగరాజు, జయపాల్, జానకి, రవికుమార్ ప్రచార కార్యదర్శులుగా వి.సుధాకర్, .ముత్యం డిపో కోశాధికారిగా %ఎష్ట్ర%.చెన్నారావు మరియు కమిటీ సభ్యులుగా సుమలత,కే.వీ.రావు, పద్మ, తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఏ. అరుణకుమారి మధిర డిపో కార్యదర్శి నాగుల్మేరా ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు రావూరి.బాల రావు, రఘురాం, రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు టీ.వీ.రావు, తిరపయ్య మరియు 50 మంది సభ్యులు,తదితరులు పాల్గొనడం జరిగింది.